# పిల్లల పతంగుల సందడి





**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

సంక్రాంతి పండుగ సమీపిస్తుం డటంతో తెలుగు రాష్ట్రాల్లో పతంగుల దుకాణాల్లో మంచి గిరాకీ ఉంది, రంగురంగుల గాలిపటాలు, పతంగులు, దారాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి, యువత, పిల్లలు ఉత్సాహంగా కొనుగోలు చేస్తున్నారు, పతంగుల సందడితో షాపుల వద్ద కోలాహలం

# సంక్రాంతి ముసుగులో కోడి జోధ పద్యాలకు సహకరిస్తు- న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంగించిన-పందెం రాయుళ్లు - విధులను గాలికి వదిలేసిన రెవెన్యూ - పోలీస్ అధికారులు

**- జై భీమ్ సేవాదనం(భారత్)రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు-భ్రమరాంబ**



**నివాస్ న్యూస్:జనవరి.14తిరువూరు ప్రతినిధి:భ్రమరాంబ**

తిరువూరు నియోజవర్గంలో సంక్రాంతి ముసుగులో సాంప్రదాయమంటూ జూదకోడి పంద్యాల కు సహకరిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఒక వైపు నుండి ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానం జూద కోడిపంద్యాలు నేరమని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదే విధంగా అవసరమైతే 144,సెక్షన్లు అమలు జరపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తే తెలుగుదేశం పార్టీ నాయకుల అండదండలతో ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానం ఆదేశాలను కోడిపందాల రైలే కాకుండా లోపల నాయకులు కూడా ఉల్లంఘించిన పరిస్థితులు చూస్తూ ఈరోజు మనం చిగ్గుతో తలదించుకోవాలని జై భీమ్ సేవా దళం(భారత్)రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భ్రమరాంబ తెలిపారు. 2,వ-3-వ రోజు పండగ,కనుమ రోజులలోనైనా ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానం ఆదేశించిన ఆదేశాలను జిల్లా పై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి.ప్రభుత్వ ఉన్నత అధికారులకు.విజ్ఞప్తి చేసిన జై భీమ్ సేవా దళం(భారత్)మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కే భ్రమరాంబ.

# మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ కుటుంబ సభ్యులు







**ములుగు జిల్లా మేడారం జనవరి 14 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

లావుడియా కుటుంబ సభ్యులతో సమ్మక్క సారలమ్మను వనదేవతలను దర్శించుకున్న లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, రిటైర్డ్ హెడ్మాస్టర్ లావుడియా శారద రామ్ నాయక్, తారాబాయి, రెవెన్యూ డిపార్ట్మెంట్ లావుడియా విజయ హేమ నాయక్, ఆర్టీసీ డిపార్ట్మెంట్ లావుడియా వనిత గోవర్ధన్ నాయక్, కళ్యాణ్ శ్రీ విద్యా శ్రీకాంత్ జీవన శ్రీ సేవాగ్ లావుడియా చాంది దాసు నాయక్, సునీత సునీల్, కల్పన గోపాల్, కవిత జైపాల్, బాలు నాయక్ జ్యోతి, సరిత గణపతి, అజ్మీర ఆనంద రవి నాయక్, రజిత రాజన్న, రాజేష్ వెంకటేష్ అనిల్, పృధ్వి సురేష్, లావుడియా విజయ రఘురాం, సంధ్యా సందీప్, సరిత సంతోష్, మాలోత్ సునీత హనుమంతు, వేణు, సరిత సజన్, సర్పంచ్ కిషన్ శ్రీకాంత్, సమ్మక్క సారలమ్మను మొక్కులు తీర్చుకున్నారు...

# జర్నలిస్టుల అరెస్టు.. ను ఖండించిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్

TRIBAL WORKING JOURNALISTS UNION
Reg.No.: E2925
TELANGANA STATE
TWJU



**- రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్**

**- ప్రధాన కార్యదర్శి భీముడు నాయక్**

**హైదరాబాద్, జనవరి 14: నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ఎన్ టీవీ ఏఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్ తోపాటు, ఇతర జర్నలిస్ట్ ల అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్ బాదావత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ భీముడు నాయక్ లు ఓ ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జర్నలిస్ట్ లను, తీవ్రవాదుల, దేశద్రోహుల ల్లాగా రాత్రికి.. రాత్రి ఇండ్ల మీద పడి అరెస్ట్ చేయడం, ప్రయాణంలో ఉన్నవారిని కనీసం ఎక్కడున్నారో కూడా తెలియకుండా పట్టుకోవడం, పండుగ వేళ అని కూడా చూడకుండా ఆ.. కుటుంబాలలో తీవ్ర మనస్థాపానికి గురి చేశారన్నారు. తప్పు జరిగిం దని భావిస్తే చట్ట పరంగా చర్యలు చేపట్టాలి.. ముందస్తు నోటీసులు అందజేసి..కోర్ట్ లో హాజరు పరచాలని, ఈ రకంగా అక్రమ అరెస్టులు చేయడం తగదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...

# మొదటి భోగి రోజే ఆంధ్రప్రదేశ్ ఆదేశాలను ఉల్లంఘించిన జూద- కోడిపంద్యాల-బరుల నాయకులు - విధులను గాలికి వదిలేసిన రెవెన్యూ-పోలీస్ అధికారులు

**- కోడి పంద్యాల బరి లోపలికి బైకు వెళ్లాలంటే వెళ్లాలంటే వసూళ్లు తప్పదు!**

**- బైకు ఒక రేటు,కారుకు ఒక రేటు**

**- చలానా తీసుకోవాల్సిందే!**

**- లక్షల్లో పెట్టుబడి కోట్లలో సంపాదన!**

**నివాస్ న్యూస్:జనవరి.14 తిరువూరు ప్రతినిధి:భ్రమరాంబ**

తిరువూరు నియోజకవర్గంలో సంక్రాంతి,సంస్కృతి,సంబరాల ముసుగులో మొదటి భోగి రోజే ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానము ఆదేశించిన ఆదేశాలను ఉల్లంఘించిన నియోజకవర్గ జూదకోడి పందాల బరిల నిర్వాహక నాయకులు. విధులను గాలికి వదిలేసిన పోలీస్ రెవెన్యూ అధికారులు! ఒక సామాజిక వేతగా, జర్నలిస్టుగా,మానవ హక్కుల పరిరక్షణ.ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్గా కోడి జూదపందేలపై న్యాయస్థానం ఆదేశించిన ఆదేశాలను పాటించాలని మంగళవారం తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి అదే విధంగా తిరువూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగినది. బుధవారం మండలాల్లో జరుగుతున్నటువంటి కోడి జూద పంద్యాల బార్లలోకి ఒక జర్నలిస్టుగా,సామాజిక వేతగా వెళ్ళినప్పుడు భారీ ఎత్తున జోధాలు కోడిపందాలు నిర్వహిస్తున్న కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు సానుభూతిపరుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ జూదాలను చూసి సర్కిల్ ఇన్స్పెక్టర్కు రెవెన్యూ అధికారికి ఏసీపీకి ఫోన్ చేస్తే స్పందించని అధికారులు. మొదటి రోజే న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించినటువంటి సందర్భాల్లో రేపు 2-వ రోజు పండగ నాటికైనా కలెక్టర్,కమీషనర్ డీజీపీలు,న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించిన జూద కోడిపందెం దారులు పై,వారికి సహకరిస్తూ విధులను గాలికి వదిలేసి ఫిర్యాదుదారులు చేస్తే స్పందించని అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ,ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, సామాజికవేత్త,జర్నలిస్ట్ మెహర్ బాబా ప్రభుత్వ అధికారులను విజ్ఞప్తి చేశారు.ల













